మహా సిటీ

# నమస్తే NRI .నెట్


World Digital News Portal For NRI Telugus

సెప్టెంబరు, 2021 సంపుటి 11, సంచిక 4

www.namastenri.net




బిగ్‌బాస్ రచ్చ మొదలైంది... 13వ పేజీలో...



దసరా బరిలో సై అంటున్న చిత్రాలు ఇవే 12వ పేజీలో...



## బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర

3వ పేజీలో...



అయోధ్యలో దీపావళి ఉత్సవాలు ప్రారంభించనున్న మోదీ 4వ పేజీలో...



మెడిసిన్ ఫ్రం స్కై ప్రాజెక్టు ప్రారంభం 7వ పేజీలో...

# SAMOOHA PHARMA VALLEY

## PHARMA CITY, HYDERABAD

SAMOOHA
PROJECTS PVT LTD




OFFER PRICE
**₹3999/-**
per Sq YD

Including
Maintaince &
Club House








## OUR PROJECTS :

- SAMOOHA **GREEN PHARMA ONE**
- SAMOOHA **PHARMA VALLEY**
- SAMOOHA **GOLDEN GATE**
- SAMOOHA **PHARMA VILLAGE**
- SAMOOHA **VAARI SONTHILLU**
- SAMOOHA **PHARMA AVENUE**

**+91 9652659730 / +91 7780698936**

www.samoohaprojects.com

# బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర సక్సెస్...

## 100 కిలోమీటర్లు దాటడంతో కేడర్‌లో ఊపు

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్ర 100 కిలోమీటర్లకు చేరుకుంది. భాగ్యలక్ష్మి దేవాలయం నుంచి పాదయాత్ర ప్రారంభించారు. యాత్ర ప్రారంభం ప్రారంభమే ఊపుతో ప్రారంభమైంది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ సభకు హాజరై, ఉత్సాహాన్ని నింపారు. ఇదే ఉత్సాహం 100వ రోజులో కూడా కనిపించింది. తాము గనక అధికారం లోకి వస్తే 'జనాభా నియంత్రణ చట్టం' తీసుకొస్తామని బండి సంజయ్ సంచలన ప్రకటన చేశారు. ఇన్ని రోజులుగా ఆయన పాదయాత్రపై టార్చ్‌లైట్ పడ్డా, ఈ ప్రకటనతో ప్రజలను మరింత తనవైపు తిప్పుకున్నట్లైంది. ఇటు రాష్ట్ర బీజేపీ శాఖ, అటు కేంద్ర నాయకత్వం ఈ పాదయాత్రను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. పాదయాత్రలో ప్రతిరోజూ ఓ కేంద్ర నాయకుడు హాజరవుతున్నారు. తాజాగా బెంగళూరు ఎంపీ తేజస్వీ సూర్య ఈ పాదయాత్రకు హాజరై అటు కేడర్ లో జోష్ నింపడంతో పాటు, తెలంగాణ యువకుల దృష్టిని కూడా తమవైపు తిప్పుకున్నారు.



పాదయాత్ర ప్రారంభం నుంచే బండి సంజయ్‌కు మంచి స్పందన కనిపిస్తోంది. ప్రజల నుంచి కూడా మద్దతు వస్తోంది. పాదయాత్రలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూనే, కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వ వైఫల్యాలను కూడా ప్రజల ముందు ఉంచుతున్నారు. దీని ద్వారా అటు పార్టీని బలోపేతం చేయడంతో పాటు, కేసీఆర్ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతున్నట్లవుతోందని కేడర్ సంతృప్తి వ్యక్తం చేస్తోంది. కాంగ్రెస్ చీఫ్‌గా రేవంత్ రెడ్డి నియామకం అయిన తర్వాత బీజేపీ గ్రాఫ్ కాస్త పడిపోయిందన్న వార్తల నేపథ్యంలో బండి సంజయ్ పాదయాత్ర చేపట్టారు. ఇది వ్యూహాత్మకమనే చెప్పాల్సి ఉంటుంది. మరోవైపు హుజూరాబాద్ ఉప ఎన్నికను కూడా దృష్టిలో పెట్టుకున్నారన్నది బహిరంగ రహస్యం. పాదయాత్ర మొదటి భాగం సరిగ్గా హుజూరాబాద్ వద్ద ముగిసేట్టుగా పార్టీ పాదయాత్రను ప్లాన్ చేసింది. దీని ద్వారా హుజూర్ నగర్ ఉప ఎన్నిక జరిగే వరకూ ప్రజల నోళ్లలో నానవచ్చన్నది బీజేపీ ప్లాన్. ప్రస్తుతం తెలంగాణ రాజకీయ నేతలందరూ టీవీ చర్చల్లో, ప్రెస్ మీట్లలోనే బిజీ ఉండిపోయారు. అధికార నేతలు అడపా దడపా తిరుగుతున్నా, ప్రజల వద్దకు వెళ్లి, వారి బాగోగులను అడిగే నాథుడే లేదు. దీంతో ప్రజల్లో కాస్త అసంతృప్తి గూడుకట్టుకొని ఉంది. దీన్ని సరిగ్గా 'క్యాష్' చేసుకుంటున్నారు బండి సంజయ్. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఏ నేత కూడా 'పాదయాత్ర' అన్న వ్యూహాన్ని వాడలేదు. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత 'పాదయాత్ర' అన్న కార్యక్రమం ఒకటి వార్తల్లోకెక్కింది కానీ, అది కార్యరూపం దాల్చలేదు.

పాదయాత్ర అన్న వ్యూహాన్ని బండి సంజయ్ మొదటగా తెరపైకి తెచ్చి, ఆచరణలో కూడా చూపారు. ఉమ్మడి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి బాధ్యతలు నిర్వర్తిస్తున్న సమయంలో 'యాత్ర' చేశారు కానీ, పాదయాత్ర మాత్రం చేయలేదు. అప్పట్లో కిషన్ రెడ్డికి కూడా మంచి ఊపు తెచ్చిపెట్టింది ఈ యాత్ర. ఇప్పుడు బండి సంజయ్‌కి కూడా ఈ పాదయాత్ర మంచి ఊపు తెచ్చిపెడుతోందనే చెప్పాల్సి ఉంటుంది. తెలంగాణ రాజకీయం 'క్షేత్రస్థాయిలో నెమ్మదిన్న' సందర్భంలో బండి సంజయ్ పాదయాత్ర చేపట్టి, ఓ కదలిక తీసుకొచ్చారు.

**బండి సంజయ్ ముందరి కాళ్లకు బంధం వేస్తోన్న సీఎం కేసీఆర్?**

బండి సంజయ్ పాదయాత్ర నడుస్తున్న సందర్భంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీ పర్యటన ఖరారైంది. ఏకంగా ఐదు రోజుల పాటు ఢిల్లీలోనే మకాం వేశారు. యాదృచ్ఛికమో ఏమో గానీ.... హుజూరాబాద్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ కూడా వాయిదాపడింది. దీంతో కాంగ్రెస్ అలర్ట్ అయిపోయింది. బీజేపీ-టీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందం నడుస్తోందని, ఇద్దరూ మంచి మిత్రులేనని కాంగ్రెస్ దుమ్మెత్తిపోస్తోంది. మరోవైపు బీజేపీ కూడా ఈ విషయంలో కాస్త ఇబ్బందిపడుతోందని రాష్ట్ర నేతలు కొందరు భావిస్తున్నారు. మరోవైపు సీఎం కేసీఆర్ కూడా బీజేపీ వైపు వెళ్లే ఓటు బ్యాంకును తటస్థం చేయడానికే వ్యూహాత్మకంగా ఢిల్లీ పర్యటన ఫిక్స్ చేశారా? అన్న అనుమానాలు కూడా బలపడుతున్నాయి. మొత్తం మీద బండి సంజయ్ పాదయాత్ర సక్సెస్ అన్న టాక్ నడుస్తున్న సమయంలో సీఎం కేసీఆర్ ఢిల్లీ పర్యటన కూడా చర్చకు వచ్చింది.








# హుజూరాబాద్ లో కెసిఆర్ వ్యూహం ఫలిస్తుందా !



'పొట్టోన్ని పొడుగోడు కొడితే... పొడుగోడ్ని పోచమ్మ కొట్టిందట' తెలంగాణలో బాగా పేరున్న సామెత. దళిత బంధు అన్న జిందాతి లిస్మాత్ అన్న అస్త్రంతో హుజూరాబాద్‌ను తన ఖాతాలో వేసుకోవాలని ముఖ్యమంత్రి పెద్ద వ్యూహమే పన్నారు. అయినా... 'కాలం' అన్న పోచమ్మ కేసీఆర్ వ్యూహాన్ని దెబ్బతీసింది. ఈ కాలం అన్న 'మబ్బు' తొలిగేంత వరకూ హుజూరాబాద్ ఉప ఎన్నికను వాయిదా వేయించాలన్న ప్లాన్‌లో సీఎం కేసీఆర్ నిమగ్నమైనట్లు తెలుస్తోంది. దళితబంధుతో పాటు మరిన్ని పథకాలను కేవలం హుజూరాబాద్‌లోనే పొంగిపొర్లింపజేసినా..... ప్రజలు మాత్రం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ వైపే మొగ్గు చూపుతున్నారన్న అంశం అధికార టీఆర్ఎస్‌కు ఏమాత్రం మింగుడుపడటం లేదు. పైగా ఈ మధ్య మరో సర్వే కూడా వచ్చిందని తెలుస్తోంది. దళిత బంధు అమలు చేస్తున్నా... ప్రస్తుతం హుజూరాబాద్ ప్రజలు మాత్రం ఈటలనే నెత్తికెత్తుకోబోతున్నారన్నది ఈ సర్వే సారాంశం. దీంతో కేసీఆర్ గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లైంది.


ఈ సర్వేతో సీఎం కేసీఆర్ ఓ పదడుగులు వెనక్కి వేసినట్లు సమాచారం. హుజూరాబాద్ నియోజకవర్గంలో దళితబంధును మరింత పకడ్బందీగా అమలు చేయడం, మరింత మంది లబ్ధిదారులకు ఈ పథకం చేరేలా చూడాలని అంతర్గతంగా



కేడర్‌కు కేసీఆర్ తెగేసిచెప్పినట్లు ఓ టాక్ నడుస్తోంది. అంతేకాకుండా 'ఈటల పొంగు' పూర్తిగా చల్లబడిన తర్వాత, ఈటలను న్యూట్రల్ చేసిన తర్వాతే ఉప ఎన్నికకు వెళ్లాలన్నది కేసీఆర్ ప్లాన్ అని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. అధికార టీఆర్ఎస్ ప్రత్యర్థి ఈటల రాజేందర్ సీఎం కేసీఆర్, హుజూరాబాద్ ఎన్నికల ఇన్‌చార్జ్, మంత్రి హరీశ్ రావుపై ప్రతిరోజూ విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. ఎక్కడికక్కడ ప్రభుత్వ విధానాలు, కేసీఆర్ విధానాలను ఎండగడుతూనే ఉన్నారు. ఈ విషయం కూడా టీఆర్ఎస్‌కు మైనస్‌గా మారే అవకాశాలున్నాయని సీఎం కేసీఆర్ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

అధికార టీఆర్ఎస్ ఇంతలా ఇబ్బందిపడుతున్న వేళ... ఈటల రాజేందర్ టీఆర్ఎస్‌ను మరింత ఇరుకున పెడుతున్నారు. తాను ఎన్నికల గోదాలోకి దిగడం వల్లే ముఖ్యమంత్రి కేసీఆర్ 'దళితబంధు' ను ప్రవేశపెట్టారని ఈటల ప్రముఖంగా తన ప్రచారాస్త్రంగా వాడుకుంటున్నారు. దళిత బంధుతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలను కూడా సీఎం కేసీఆర్ ఇదే కారణంతో హుజూరాబాద్ ప్రజలకు ఇస్తున్నారని విశేషంగా ప్రచారం చేసుకుంటున్నారు. దీంతో ప్రజలు ఈటల వైపే మొగ్గుచూపుతున్నారు. ఇలా నియోజకవర్గ ప్రజలు ఈటలకు మద్దతిస్తుండటం సీఎం కేసీఆర్‌కు ఏమాత్రం రుచించడం లేదు. 'కాలం' అన్న మబ్బులు తొలిగేంత వరకూ 'వేచిచూసే ధోరణి' నే అవలంబించాలన్నది సీఎం కేసీఆర్ వ్యూహం.

# అయోధ్యలో దీపావళి ఉత్సవాలు ప్రారంభించనున్న మోదీ



ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ఘనంగా జరిగే పది రోజుల దీపావళి ఉత్సవాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ప్రధాని ఈ దీపోత్సవ్‌లో పాల్గోటుండటం ప్రాధాన్యతను సంతరించుకోనుంది. ముఖ్యమంత్రిగా ఐదేళ్ల కాలంలో యోగి ఆదిత్యనాథ్ సారథ్యంలో నిర్వహించే చివరి దీపావళి ఉత్సవాలు కూడా ఇవే కానుండటం విశేషం. నవంబర్ 3న ప్రధాని పాల్గొననున్న దీపోత్సవ్ మెగా ఈవెంట్‌ను కోసం అయోధ్య డవలప్‌మెంట్ అథారిటీ ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించింది. 6.5 లక్షల దీపాలను వెలిగించడం ద్వారా గిన్నెస్ రికార్డు సాధించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

"ప్రధాని మోదీ మరోసారి అయోధ్యలో ఉండనుండటం మన అదృష్టం. దీపోత్సవ్ సెట్‌ను ప్రముఖ బాలీవుడ్ కళా దర్శకుడు నితిన్ చంద్రకాంత్ దేశర్ రూపొందించనున్నట్లు తెలుస్తోంది. భవ్య రామాలయ నిర్మాణం జరుగుతున్న అయోధ్యలో ఆగస్టు 29న భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సైతం పర్యటించారు. రాముడు లేకుండా అయోధ్య లేదని, అయోధ్య ఎక్కుడుంటే రాముడు అక్కడే ఉంటాడని రామాయణ్ కాంక్లేవ్ ప్రారంభోత్సవ సమయంలో రామ్‌నాథ్ కోవింద్ పేర్కొన్నారు.



# పారా అథ్లెట్లను ప్రశంసించిన ప్రధాని

పారాలింపిక్స్‌లో భారత అథ్లెట్లు సాధించిన విజయాలు దేశ క్రీడా రంగానికి స్ఫూర్తినిస్తాయని, ఔత్సాహిక క్రీడాకారులకు ఆటలను కెరీర్‌గా ఎంచుకొనేలా ప్రోత్సహిస్తాయని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఇటీవల ముగిసిన టోక్యో పారాలింపిక్స్‌లో పాల్గొన్న భారత క్రీడాకారులకు మోదీ తన నివాసంలో అల్పాహార విందు ఇచ్చారు. తాము సంతకాలు చేసిన తెల్లటి శాలువాను అథ్లెట్లు ప్రధానికి అందజేయగా దానిని ఆయన మెడలో ధరించారు. పారాలింపిక్స్‌లో భారత అథ్లెట్లు 19 పతకాలు సాధించి చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్, మరో మంత్రి కిరణ్ రిజిజు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. పారాలింపిక్స్‌లో మన ఆటగాళ్ళ ప్రతిభను ప్రముఖులతోపాటు పలువురు కొనియాడిన సంగతి తెలిసిందే.






# ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు



దేశవ్యాప్తంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను కరోనా నిబంధనలు పాటిస్తూ. ఘనంగా జరుపుకున్నారు. చవితికి పూజించే గణపతి విగ్రహాలను విభిన్న రూపాలతోనే కాదు.. చాకోలెట్స్ , డ్రైఫ్రూట్స్, డబ్బులు, సోయాబీన్స్, వ్యాక్సిన్ వినాయకుడు వంటి అనేక రకాల గణపతిలను మండపాల్లో ప్రతిష్టించి పూజిస్తున్నారు.

హైదరాబాద్‌లో గణపతి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఇక జంట నగరాలకే ప్రత్యేకమైన ఖైరతాబాద్ వినాయకుడు ఈసారి కూడా భారీకాయంతో రూపుదిద్దుకున్నాడు. దీంతో గణపయ్యను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈసారి ఖైరతాబాద్ గణపతి 40 అడుగులతో 'పంచముఖ రుద్ర మహాగణపతి'గా భక్తులకు దర్శనమిచ్చారు. ఖైరతాబాద్ గణపయ్యకు మొదటిసారి తలపాగను ఏర్పాటు చేశారు. తలపాగతో ఖైరతాబాద్ గణపయ్యకు కొత్త రూపురేఖలు సంతరించుకున్నాయి. బాహుబలి సినిమాలు తలపాగలు తయారు చేసిన చార్మినార్‌కు చెందిన బృందం మహాగణపతికి తలపాగను తయారు చేశాయి.

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Vоume:11 September : 2021 Issue: 4



Editor, Printer, Publisher
**Subba Rayudu**
mahacityeditor@gmail.com

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# తెలుగు ఎన్నారైలకోసం 'నమస్తే ఎన్నారై...'



అమెరికా, ఇతర దేశాల్లో నివసిస్తున్న ఎన్నారైలకోసం, తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ, సినీ సమాచారాన్ని ఎన్నారైలకు, ఎన్నారైల సమాచారాన్ని తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలకు అందజేయాలన్న ఉద్దేశ్యంతో ఏర్పాటైన సమాచార వేదిక నమస్తే ఎన్నారై. వరల్డ్ డిజిటల్ తెలుగు పోర్టల్ ఫర్ ఎన్నారైస్ ట్యాగ్‌లైన్‌తో ఏర్పాటైన ఈ పత్రికను ఇటీవలే కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ పత్రికను ఆవిష్కరించి పత్రిక నిర్వాహకులను అభినందించారు. నమస్తే ఎన్నారై ఎడిటర్, ప్రింటర్, పబ్లిషర్ సుబ్బారాయుడు పత్రిక ఉద్దేశ్యాలను కిషన్ రెడ్డికి వివరించారు. ఈ పత్రికలో ప్రపంచంలో ఉన్న తెలుగు ఎన్నారైల సమాచారంతోపాటు, వివిధ తెలుగు సంఘాలు చేస్తున్న కార్యక్రమాలు, వాటివివరాలు, తరువాత నిర్వహించిన కార్యక్రమాలను ఫోటోలు, వార్తతోసహా ఇందులో ప్రచురించడం జరుగుతుందని సుబ్బారాయుడు తెలిపారు. ఈ పత్రికలో తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై వార్తలతోపాటు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు గురించి కూడా వివరించడం జరుగుతుందన్నారు. సినిమాలు, రియల్ ఎస్టేట్ వంటి విషయాలపై ఇందులో ప్రత్యేకంగా కనిపిస్తుందని చెప్పారు. వెబ్‌సైట్‌లో కూడా ప్రతిరోజు ఎన్నారైల వార్తలు, తెలుగు సంఘాల కార్యక్రమాల ఫ్లయర్‌లు, ఇతర వివరాలు ఉంటాయని చెప్పారు. నెలకోమారు వెలువడే ఇ-పేపర్‌ను అందరూ ఆదరించాలని సుబ్బారాయుడు కోరారు.








# హైదరాబాద్ టు లండన్ విమాన సర్వీస్ ప్రారంభం

హైదరాబాద్ నుంచి నేరుగా లండన్ వెళ్లేందుకు ఎయిర్ ఇండియా సంస్థ నాన్‌స్టాప్ విమాన సర్వీసులను ప్రారంభించింది. ప్రతి శుక్ర, సోమవారాలు ఇక్కడి నుంచి లండన్ హిత్రూ విమానాశ్రయానికి విమానాలు బయలుదేరుతాయి. ఇప్పటికే బ్రిటిష్ ఎయిర్‌లైన్స్ సంస్థ హైదరాబాద్ నుంచి లండన్‌కు విమాన సర్వీసులు కొనసాగిస్తోంది. ఎయిర్ ఇండియా సర్వీసుతో హైదరాబాద్ నుంచి లండన్ వెళ్లే ప్రయాణికులకు సౌలభ్యం కలిగిందని గెయిల్ సీఈఓ ప్రదీప్ ఫణీకర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో గెయిల్, ఎయిర్ ఇండియా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఢిల్లీ లో తెరాస పార్టీ ఆఫీస్‌కు శంకుస్థాపన చేస్తున్న సీఎం కెసిఆర్ మరియు కేటీఆర్ , తెరాస పార్టీ నేతలు





# మారుమూల ప్రాంతాలకు మందులు...మెడిసిన్ ఫ్రం స్కై ప్రాజెక్టు ప్రారంభం

తెలంగాణలో మరిసరికొత్త సాంకేతికత తెరలేచింది. డ్రోన్ సాయంతో మారుమూల ప్రాంతాలకు మందులు, వ్యాక్సిన్లు సరఫరా చేసేందుకు 'మెడిసిన్ ఫ్రం స్కై' ప్రాజెక్టును రూపొందించారు. ఈ ప్రాజెక్టును కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రారంభిస్తూ, డ్రోన్ టెక్నాలజీ ప్రపంచానికి కొత్త కాంతిని తీసుకొస్తుందని అన్నారు. వికారాబాద్‌లో డ్రోన్ సాయంతో మారుమూల ప్రాంతాలకు మందులు, వ్యాక్సిన్లు సరఫరా చేసేందుకు రూపొందించిన 'మెడిసిన్ ఫ్రం స్కై' ప్రాజెక్టును మంత్రి కేటీఆర్‌తో కలిసి కేంద్ర మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గ్రహంబెల్ టెలిఫోన్, రైట్ బ్రదర్స్ విమానం లాగే డ్రోన్ టెక్నాలజీ ఓ సంచలనమని చెప్పారు. డ్రోన్లతో ఔషధాలు సరఫరా చేస్తున్న యువతను అభినందించారు. సాంకేతికతను అందించడమే ప్రధాని మోదీ స్వప్నమని తెలిపారు. డ్రోన్ పాలసీపై కేంద్ర ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచన ఉందన్నారు. సాంకేతికత వల్ల దేశ యువశక్తి ప్రపంచానికి తెలుస్తుందని చెప్పారు. స్టార్టప్‌లను తేలిగ్గా చూడద్దని సూచించారు. చిన్న పరికరం అత్యవసర స్థితిలో మందులను మోసుకెళ్తోందని వెల్లడించారు. డ్రోన్‌తో మారుమూలలకు మందులు వస్తాయని ఎప్పుడైనా అనుకున్నారా అని ప్రశ్నించారు. ఏరోస్పేస్ టెక్నాలజీలో ఎన్నో మార్పులు వస్తున్నాయని సింధియా చెప్పారు. అదేవిధంగా దేశంలో ఏరోస్పేస్ రంగం ఎంతోవేగంగా మార్పులు చెందుతున్నదని తెలిపారు. ఇతర రాష్ట్రాలతో చర్చించి డ్రోన్ల వాడకానికి మూడు రకాల జోన్లను ఏర్పాటుచేస్తామని చెప్పారు. గ్రీన్‌జోన్ పరిధిలో డ్రోన్ల వినియోగానికి ఎలాంటి అనుమతి అవసరంలేదని, ఎల్లో జోన్ పరిధిలో అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని, రెడ్ జోన్‌లో డ్రోన్లకు



ఎలాంటి అనుమతులివ్వబోమని మంత్రి స్పష్టం చేశారు.

రాష్ట్ర మున్సిపల్, ఐటీశాఖ మంత్రి కే తారకరామారావు మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో తెలంగాణ దేశానికే మార్గదర్శకంగా నిలుస్తున్నదని చెప్పారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా డ్రోన్ టెక్నాలజీతో వ్యాక్సిన్లు, మందులను సరఫరాచేసే 'మెడిసిన్ ఫ్రం ది స్కై' ప్రాజెక్టును రాష్ట్రంలో చేపట్టడం గర్వకారణమన్నారు.

# విశాఖ పోర్ట్‌ను సందర్శించిన అమెరికా కాన్సులేట్ అధికారులు



విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్‌కు వచ్చిన అమెరికా కాన్సులేట్ వాణిజ్య సేవల విభాగం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అధికారి థియోడర్ ఇమాన్యుయేల్, వారి బృందం సందర్శించింది. వారికి పోర్ట్ చైర్మన్ కే. రామమోహన్‌రావు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తమ ప్రాధాన్యతలను అమెరికా అధికారులు పార్ట్ అధికారులకు వివరించారు. విశాఖ పోర్ట్‌లో ఉన్న అవకాశాలను నేరుగా వీక్షించి పరిశీలించేందుకు వచ్చామనీ, అలాగే తమ వాణిజ్య విధానాన్ని వివరించి తద్వారా భివష్యత్తులో విశాఖ పోర్ట్‌తో ఏ విధంగా వాణిజ్యం చేయవచ్చో పరిశీలించేందుకు వచ్చినట్లు వివరించారు. అమెరికా బృందానికి విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్‌లో ఉన్న అవకాశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చైర్మన్ వివరించారు. పోర్ట్‌లో జరుగుతున్న ఎగుమతులు, దిగుమతులు, మౌలిక వసతులు, పోర్ట్ అధునికీకరణ, యాంత్రీకరణ, కవర్ట్ స్టోరేజ్ యార్డ్‌లు, సోలార్ పవర్, పెట్టుబడి అవకాశాలు, భారత్, అమెరికా వాణిజ్యానికి విశాఖపట్నం పోర్ట్ ద్వారా ఉన్న అవకాశాలు వంటి అంశాలను చైర్మన్ వారికి వివరించారు. భారత్ ప్రభుత్వం లుక్ ఈస్ట్ పాలసీ వల్ల విశాఖ పోర్ట్ ప్రాధాన్యత సంతరించుకుందని ఇక్కడ మౌలిక వసతులు అమెరికా వాణిజ్య అంశాలకు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందని, ఫ్రీ ట్రేడ్ జోన్, క్రూయిజ్, టెర్నిల్ నిర్మాణం వంటి వాటి వల్ల భవిష్యత్తులో విశాఖ పోర్ట్ మరింత కీలకం కానుందని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చైర్మన్ దుర్గేశ్ కుమార్, పోర్ట్ విభాగాధిపతులు పాల్గొన్నారు.



# ఆటా గోల్ఫ్ టోర్నమెంట్ విజయవంతం




అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) ఆధ్వర్యంలో గోల్ఫ్ టోర్నమెంట్ విజయ వంతమైంది. ఆగస్టు 28న వర్జీనియాలోని గ్రైన్స్‌విల్లే, స్టోన్‌వాల్ గోల్ఫ్ క్లబ్‌లో జరిగిన ఈ టోర్నమెంట్‌లో పలువురు ఆటగాళ్ళు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. దాదాపు 28 టీమ్‌లు ఇందులో పాల్గొన్నాయి.

వాషింగ్టన్: అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో తొలి గోల్ఫ్ టోర్నమెంట్‌ను ఆగస్టు 28 ఆదివారం రోజున నిర్వహించింది. ఫ్లోరిడా లోని గైనెస్‌విల్లేలోని స్టోన్ వాల్ గోల్ఫ్‌క్లబ్‌లో ఏర్పాటుచేసింది. ఈ టోర్నమెంట్‌లో ప్లేయర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గోల్ఫ్ టోర్నమెంట్ కోసం నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా రుచికరమైన వంటకా లను అందించారు. షార్ట్‌గన్ ఫార్మాట్‌లో సుమారు 28 జట్లు పాల్గొన్నాయి. కిషోర్ చెన్నుపాటి, దినకర్ కుడుం, రిషి సుందరేశన్, సుందు వెంకటరమణి బృందం 58 టై బ్రేక్ స్కోర్‌తో ఫ్లైట్ 1లో మొదటి స్థానంలో నిలిచింది. రెండో స్థానంలో చంద్ర ద్యామంగౌదర్, అనుప్ గుప్తా, సమీష్ చావ్లా, ప్రకాశ్ కృష్ణమూర్తి బృందం నిలిచింది. ఫ్లైట్ 2 లో కరణ్ చిలుకూరి, శశి రంగనాథన్, దుర్రై నటరాజన్, వికాస్ కాలే బృందం 68 టై బ్రేక్ స్కోరుతో మొదటిస్థానంలో నిలిచారు. క్రిష్ రామయ్య కృష్ణమూర్తి, గోవింద్ జగన్నాథన్, సుందర్‌తో కూడిన బాలపెరుంబాల బృందానికి రెండవ స్థానం లభించింది. కిషోర్ చెన్నుపాటీ టీమ్‌కు చెందిన దినకర్ కుడుం, రిషి సుందరేషన్, సుందువెంకట్రమణి 58 టైబ్రేక్‌తో మొదటివరుసలో నిలిచారు. చంద్ర ద్యామన్ గౌడర్, అనుప్‌గుప్తా, సమీష్ చావ్లా, ప్రకాష్ కృష్ణమూర్తి సెకండ్‌లైన్‌లో నిలిచారు. కరణ్ చిలుకూరు టీమ్‌కు చెందిన శశి రంగనాథన్, దుర్రై నటరాజన్, వికాక్ కాలే ఫస్ట్ ఫ్లైట్2లో 68 టైబ్రేక్‌తో నిలిచారు. సెకండ్ ప్లేస్‌లో బాల పెరుంబాల టీమ్‌కు చెందిన క్రిష్ రామయ్య కృష్ణమూర్తి, గోవింద్ జగన్నాథన్, సుందర్ నిలిచారు. సుందు వెంకట్రమణి, సకీత్ వెమ్నూరి, విక్రమ్, చంద్ర ద్యామన్‌గౌడర్ విజేతలుగా నిలిచారు.




# అమెరికా, కెనడా తెలుగు సాహితీ సదస్సు




టోరంటో కేంద్రంగా ఈ నెల 25, 26 తేదీల్లో ప్రథమ కెనడా తెలుగు సాహితీ సదస్సు నిర్వహించనున్నారు. అదే విధంగా 12వ అమెరికా తెలుగు సాహితీ సదస్సు కూడా నిర్వహించనున్నారు. వర్చువల్‌గా జరిగే సదస్సుకు సుమారు 100 మంది అమెరికా–కెనడా సాహితీవేత్తలు తమ ప్రసంగ ప్రతిపాదనలు పంపించారని నిర్వాహకులు తెలిపారు. ఆయా వక్తలందరికీ పేరు పేరునా నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, తెలుగు తల్లి పత్రిక, ఆటవా తెలుగు అసోసియేషన్, అంటారియో తెలుగు ఫౌండేషన్, టొరంటో తెలుగు టైమ్స్, కాల్గరి తెలంగాణ అసోసియేషన్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ టొరంటో, తెలుగు వాహిని సాహిత్య సమూహం ఈ సదస్సును నిర్వహిస్తున్నాయి. ఈ ప్రత్యేక తెలుగు భాషా, సాహిత్య సమావేశానికి ఏర్పాట్లు త్వరితగతిన జరుగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తమ ఆహ్వానాన్ని మన్నించి అమెరికా, కెనడాలో నివాసముంటున్న సుమారు 100 మంది తెలుగు సాహితీవేత్తలు ప్రసంగ ప్రతిపాదనలు పంపారని చెప్పారు. ఇది తమకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని పేర్కొంటూ ఆయా వక్తలకి పేరుపేరునా నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. సెప్టెంబరు 25న https://bit.ly/ 3zcqo0a, 26q https://bit.ly/ 3mjgLYS సెప్టెంబర్ యూట్యూబ్ లింక్‌ల ద్వారా తెలుగు భాషాభిమానులు కార్యక్రమాన్ని వీక్షించవచ్చని, వివరాలకు సంచాలకుడు లక్ష్మీ రాయవరపు (టోరంటో, కెనడా) sadassulu@gmail.com వంగూరి చిట్టెన్ రాజు (హ్యూస్టన్, టెక్సాస్, యూఎస్‌ఏ) vangurifoundation@gmail.com ద్వారా సంప్రదించాలని సూచించారు.

# గిడుగు జయంతి... తానా వేడుకలు



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) సాహితీ విభాగం 'తానా ప్రపంచ సాహిత్య వేదిక' ఆధ్వర్యంలోవ్యావహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వేంకట రామమూర్తి జయంతి (ఆగష్టు 29)ని పురస్కరించుకుని 'తెలుగు భాషా దినోత్సవ' వేడుకలను ఆగస్టు 28, 29వ తేదీల్లో అంతర్జాతీయస్థాయిలో వం- ్చువల్ విధానంలో నిర్వహించింది. ప్రతి నెలా ఆఖరి ఆదివారం జరుగుతున్న కార్యక్రమాలలో ఇది 16వ సమావేశం. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు తన స్వాగతోపన్యాసంలో వ్యావహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వేంకట రామమూర్తి గారి కృషిని, ఆయనకు ఆ ఉద్యమంలో సహకరించిన అనేకమంది సాహితీ వేత్తలకు ఘన నివాళులర్పించి సభను ప్రారంభించారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ ఒక మధురమైన తెలుగు పద్యం పాడి సభలో తెలుగుదనం నింపారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర అతిథులకు, వక్తలకు ఆహ్వానం పలికారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పశ్చిమ బెంగాల్ రాష్ట్ర మహిళా, శిశు అభివృద్ధి మరియు సాంఘిక సంక్షేమ శాఖామంత్రిగా ఉన్న తెలుగు సంతతికి చెందిన డా.శశి (పిల్లలమర్రి) పంజాను సభకు పరిచయం చేశారు. శశి నాన్నగారిది (పిల్లలమర్రి వేంకట కృష్ణయ్య) తెనాలి అని, అమ్మగారిది (మాధవపెద్ది సీతాదేవి) గుంటూరు అని, ఆమె అన్నయ్య (మోహన్) పుట్టింది నరసరావు పేట అని గుర్తు చేశారు. డా. శశి పంజా మాట్లాడుతూ.. మాజీ కేంద్రమంత్రి అజిత్ కుమార్ పంజా కుమారుడు డా. ప్రసన్నకుమార్ పంజాతో వివాహం కావడం వల్ల తన పేరు శశి పంజాగా మారిందని తెలిపారు. ఎందరో మహాన- ుభావులు పుట్టిన తెలుగు నేలపై పుట్టడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. నాన్న ఉద్యోగరీత్యా కోల్‌కతాలో స్థిరపడడంతో చిన్నపటి నుంచి తెలుగు నేలకు దూరం అయ్యాం గాని తెలుగు భాషకు కాదని, ఇప్పటికీ మేము ఇంట్లో తెలుగే మాట్లాడతామన్నారు. మధు- రమైన మన తెలుగు భాషను మాట్లాడే వారు బెంగాల్ రాష్ట్రంలో చాలామంది ఉ న్నారని, అందుకే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో తెలుగును ఇటీవలే అధికార భాషగా గుర్తించారని తెలియజేశారు.



ఈ సభలో ప్రముఖ నటులు, రచయిత తనికెళ్ళ భరణి విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలుగు రాష్ట్రాలలో తెలుగు దీనావాస్థ స్థితిలో ఉ ందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు విదేశాలలో ముఖ్యంగా తానా ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు వైభవంగా జరగడం చాల సంతోషించదగ్గ విషయం అన్నారు. తనికెళ్ళ భరణి తెలుగులో రచించిన "ఎందరో మహానుభావులు" అనే గ్రంధాన్ని సత్య భావన అనే రచయిత్రి ఆంగ్లానువాదం చేసిన ప్రతిని మంత్రి డా. శశి పంజా ఆవిష్కరించారు. మన తెలుగు సంతతికి చెందిన వ్యక్తి ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా సేవలందిస్తున్న డా. బొప్పుడి నాగ రమేష్, ఐపీఎస్ ఈ సభలో ఒక విశిష్ట అతిథిగా పాల్గొని ఎంతోమంది సంగీత విద్వాంసుల జీవిత చరిత్రలను అత్యంత మనోహరంగా భరణి చిత్రీకరించారని, అందరూ చదవవలసిన పుస్తకం అని పుస్తక సమీక్ష చేశారు.

రెండో రోజు సభలో శ్రీకాకుళం జిల్లాలోని ఒక మారుమూల పల్లెనుంచి ఢిల్లీలో క్రీడా విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా ఎదిగిన సిడ్నీ ఒలింపిక్స్ పతక విజేత పద్మశ్రీ డా. కరణం మల్లేశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మల్లేశ్వరి మాట్లాడుతూ తెలుగు వ్యక్తిగా పుట్టడం తన అదృష్టం అని, మన భాషను రక్షించుకునేందుకు అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ.. ఇకనుంచి ప్రతి నెలా సాహిత్య కార్యక్రమానికి ముందు ఈ వీడియోను ప్లే చేస్తామని, ఈ గీతాన్ని రాసిన తెలుగు వేదకవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, స్వరపరచిన సంగీత దర్శకులు నేమాని పార్థసారథి, గానం చేసిన అమర గాయకులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకు కృతజ్ఞతలు తెలిపారు.






# గ్రీన్‌వీసా హోల్డర్లకు యుఎఇ ప్రత్యేక ఆఫర్

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కీలక నిర్ణయం తీసుకుంది. రెసిడెన్సీ నిబంధనలను సడలించింది. ఇకపై విదేశీయులు యజమాని లేదా కంపెనీల స్పాన్సర్ షిప్‌తో పనిలేకుండా నేరుగా యూఏఈ లో ఉపాధి, ఉద్యోగాల్లో చేరవచ్చని ప్రకటించింది. ఈ మేరకు కొత్త వీసాను ప్రకటించింది. యూఏఈ సాధారణంగా విదేశీయుల ఉపాధికి పరిమిత వీసాలు మాత్రమే జారీ చేస్తుంటుంది. పైగా ఇక్కడ దీర్ఘకాలిక నివాసిత అనుమతులు పొందడం కష్టతరం కానీ, ఇప్పుడు కొత్త వీసా ప్రకటనతో ఈ సౌలభ్యం కలగనుంది. గ్రీన్‌వీసా కలిగివున్న వారు కంపెనీ స్పాన్సర్ షిప్ లేకుండా నేరుగా ఉద్యోగాల్లో చేరవచ్చు. తల్లిదండ్రులు లేదా 25 ఏళ్ల లోపు పిల్లలకు ఇక్కడకు తీసుకొచ్చేందుకు అవకాశం ఉంది. ఇది అత్యంత నైపుణ్యం కలిగిన వ్యక్తులు, పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలు, పారిశ్రామిక వేత్తలు, పీజీ విద్యార్థులు లక్ష్యంగా ఈ ప్రోత్సాహక వీసా విధానం ప్రకటించబడిందని విదేశీ వాణిజ్య శాఖ సహాయమంత్రి థాని అల్–జౌదీ తెలిపారు.
విదేశాల నుంచి వచ్చే ఉద్యోగులకు యూఏఈ ప్రభుత్వం బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఇకపై తమ దేశంలో పనిచేయాలనుకునేవారు ఉద్యోగం చేయాబోతున్న కంపెనీ నుంచి స్పాన్సర్‌షిప్ లేకుండానే వీసాలు తీసుకోవచ్చని ప్రకటించింది.

# డల్లాస్‌లో రక్తదానశిబిరం జయప్రదం



డల్లాస్ తెలంగాణ పీపుల్స్ అసోసియేషన్ ఆఫ్ డల్లాస్(టీపీఏడీ) ఆధ్వర్యంలో డల్లాస్ నగరంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరంలో టీపీఏడీ నిర్వహించిన రెండో రక్తదాన శిబిరం ఇది. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనేందుకు 51 మంది పేర్లు నమోదు చేసుకోగా.. 39 పింట్స్(18 లీటర్లు) రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అనురాధ మేకల, మామిడి రవికాంత్, సుంకిరెడ్డి మాధవి, రావు కల్వల, గోలి బుచ్చిరెడ్డిలతో పాటు టీపీఏడీకి చెందిన అనేక మంది కృషి చేశారు.


# ప్రవాస భారతీయుల పెట్టుబడుల కోసం.. ఇన్వెస్ట్ 19 వేదిక

invest19
Aapki Apni Gullak

ప్రవాస భారతీయులు భారత ఈక్విటీ మార్కెట్లలో నేరుగా ఇన్వెస్ట్ చేసేందుకు వీలుగా ఒక గేట్‌వేను ఆవిష్కరించనున్నట్టు ఇన్వెస్ట్ 19 ప్రకటించింది. ఈ కంపెనీ ఇప్పటికే ఆన్‌లైన్ మల్టీబ్రోకింగ్ సేవలు అందిస్తోంది. ఒకే క్లిక్‌తో భారత ఈక్విటీల్లో పెట్టుబడుల అవకాశాలను ఎన్‌ఆర్‌ఐలకు కల్పించాలన్న ప్రణాళికతో ఉన్నట్టు వివరించింది. నిర్దిష్ట శాతం మేర దేశ పౌరులు విదేశాల్లో నివసిస్తున్నారని వారు భారత ఈక్విటీ మార్కెట్లలో సులభంగా ఇన్వెస్ట్ చేసుకునే మార్గం లేదని ఇన్వెస్ట్ 19 వ్యవస్థాపకుడు, సీఈవో కౌసలేంద్రసింగ్ సెంగార్ తెలిపారు. ఈ కంపెనీ ఇప్పటికే ఆన్‌లైన్ మల్టీబ్రోకింగ్ సేవలు అందిస్తోంది.

# సింగపూర్‌లో ఘనంగా వినాయక చవితి

తెలంగాణ కల్చరల్ సొసైటీ– సింగపూర్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సుమారు 50 మంది భక్తులు కుటుంబ సమేతంగా జూమ్ యాప్ ద్వారా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మహబూబ్‌నగర్‌కు చెందిన శ్రీ వరసిద్ధి వినాయక ఆలయ పురోహితులు ఇరువంటి శ్రావణ్ కుమార్ శర్మ ఆన్‌లైన్‌లో ఈ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఫేస్‌బుక్‌లోనూ ప్రత్యక్ష ప్రసారం చేయడంతో చాలామంది భక్తులు ఇంటి నుంచే పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గణనాథుడి ఆశీర్వాదం పొందారు. ఈ పూజా కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా నడికట్ల భాస్కర్, నంగునూరి సౌజన్య, శివ ప్రసాద్ ఆవుల మరియు, రవి కృష్ణ విజాపూర్ వ్యవహరించారు.



# గల్ఫ్‌లో తెలుగు సంఘాల వేడుకలు

గల్ఫ్ దేశాలలోని తెలుగు సంఘాలన్ని కలిసి ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఇటీవల భారీగా నిర్వహించాయి. గల్ఫ్ దేశాలలోని వివిధ పాఠశాలల్లో రక రకాల సబ్జెక్టులను భోదిస్తున్న వివిధ అధ్యాపకులు మరియు తెలుగు, భగవత్ గీత లాంటి వివిధ అంశాలను భోదిస్తున్న ఉపాధ్యాయులు 75 మందికి పైగా పాల్గొన్న ఈ కార్యక్రమం పూర్తిగా వర్చువల్ పద్ధతిలో జూం ద్వారా జరిగినది. ఈ కార్యక్రమానికి శ్రీ వెంకప్ప భాగవతుల వ్యాఖ్యాతగా వ్యవహరించారు. వివిధ దేశాలలోని ఉపాధ్యాయులను సభకు పరిచయం చేసే కార్యక్రమాన్ని కువైట్ నుండి సుధాకర రావు, ఖతార్ నుండి శ్రీసుధ, శిరీష, బహరైన్ నుండి జగదీష్, ఫుజైరియా నుండి మంజుల, అబుధాబి నుండి విజయ ప్రసాద్, ఓమన్ నుండి చైతన్య సూరపనేని, అరుంధతి, శ్రీదేవి నిర్వహించారు.

# యూఎస్ ఓపెన్ ఎమ్మా కైవశం



యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్‌లో పెను సంచలనం నమోదైంది. ఉత్కంఠగా జరిగిన పోరులో చివరికి 18 ఏళ్ల బ్రిటిష్ యువ కెరటం ఎమ్మా రదుకానుదే పై చేయి అయింది. కెనడాకు 19 ఏళ్ల లెలా ఫెర్నాండెజ్‌ను 6-4, 6-3తో వరుస సెట్లల్లో ఓడించి చరిత్రను తిరగరాసింది. యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్‌ను గెలుచుకున్న తొలి క్వాలిఫయర్‌గా రికార్డులెక్కింది. 44ఏళ్ల తర్వాత గ్రాండ్‌స్లామ్ సాధించిన తొలి మహిళగా ఎమ్మా రికార్డు సృష్టించింది. అంతకుముందు 1977లో వర్జీనియా వేడ్ తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్ సాధించింది. 150వ ర్యాంకర్ అయిన ఎమ్మా 73వ ర్యాంకర్ అయిన లెలాను ఓడించడం గమనార్హం. కాగా, ఈ టోర్నీలో ఎమ్మా తాను ఆడిన తొమ్మిది మ్యాచుల్లో ఒక్క సెట్ కూడా ఓడిపోకుండా, పరాజయం పొందకుండా టైటిల్ గెలుచుకోవడం విశేషం. ట్రోఫీతోపాటు ఎమ్మాకు 2.5 మిలియన్ డాలర్ల ప్రైజ్‌మనీ లభించింది. ఈ గెలుపుతో ఆమె 150 ర్యాంకు నుంచి అమాంతం 23కి ఎగబాకింది. ఇప్పుడామె బ్రిటన్‌లోనే నంబర్ వన్ క్రీడాకారిణి కావడం గమనార్హం.

# వీధి అరుగు, దక్షిణాఫ్రికా సంస్థల తెలుగు భాషా దినోత్సవం

'వీధి అరుగు- నార్వే', 'దక్షిణాఫ్రికా తెలుగు సంఘం' సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాలం వేదికగా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు వక్తలు పాల్గొని తెలుగు భాషా ఔన్నత్యాన్ని సోదాహరణంగా వివరించారు. భారతదేశ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు తెలుగుభాష పరిరక్షణకు 16 సూత్రాలను తన ప్రసంగంలో తెలియజేశారు. కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి సంపాదకుడు కె. శ్రీనివాస్ మాట్లాడుతూ.. వాడుకభాషలో విజ్ఞానం చేరాలనే ఉద్దేశంతో గిడుగు రామ్మూర్తి వాడుక భాష ఉద్యమాన్ని చేపట్టారని తెలియజేశారు. గిడుగు రామ్మూర్తి పంతులు మునిమనవడు డా.గిడుగు రామదాసు గిడుగురి జీవిత విషయాలు ముఖ్యంగా వారు పట్టుదల గురించి ఎన్నో కొత్త విషయాలు తెలిజేశారు. తిరుమల తిరుపతి- దేవస్థానం బోర్డు చైర్మన్ వై. వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ. గిడుగు ఉద్యమ ఫలితంగా విద్యాలయాలలో, పాలన పరంగా వాడుక భాషగా తెలుగును తీసుకొచ్చారని కొనియాడారు.
డా. సతీశ్ రెడ్డి వాడుక భాషలో ఉన్న అచ్చ తెలుగు పదాలను సోదాహరణంగా చాలా చక్కగా వివరించారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో తెలుగు భాషను ఉపయోగిస్తే అంతర్జాతీయ స్థాయి-ంలో తెలుగుభాష అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. శ్రీకర రెడ్డి జానపద కళలకు నేర్పించే వారికి పారితోషికాన్ని రాయబార కార్యాలయం ద్వారా ఇస్తారనే మంచి విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అమూల్యమైన సందేశాలను అందించిన వక్తలకు నిర్వాహకులు పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.



# మంగిపూడి రాధికకు ప్రవాస తెలుగు పురస్కారం ప్రదానం

ప్రముఖ రచయిత్రి మంగిపూడి రాధికకు అంతర్జాల వేదికపై సింగపూర్ 'శ్రీ సాంస్కృతిక కళాసారథి' ప్రతినిధిగా 'ప్రవాస తెలుగు పురస్కార' ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. 'దక్షిణాఫ్రికా తెలుగు సంఘం','వీధి అరుగు- నార్వే' వారి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన 'తెలుగు భాషా దినోత్సవం' కార్యక్రమంలో భాగంగా ప్రముఖ నటుడు, రచయిత తనికెళ్ల భరణి ముందుగా ఈ పురస్కారాన్ని అందుకున్న అభ్యర్థుల పేర్లను ప్రకటించి అభినందనలు తెలియజేశారు.







ప్రముఖ సినీ రచయిత భువనచంద్ర, వంశీ ఆర్ట్ థియేటర్స్ వ్యవస్థాపకుడు వంశీ రామరాజు, డాక్టర్ మీగడ రామలింగస్వామి తదితర గౌరవ అతిథుల సమక్షంలో నిర్వాహకులు ఈ పురస్కారాలను అందుకున్న మొత్తం 12 మంది ప్రవాస భాషా సేవకుల కృషిని గూర్చి ప్రశంసిస్తూ వారిని గురించిన మరిన్ని వివరాలను ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో నిర్వాహకులు విక్రమ్ పెట్లూరు దక్షిణాఫ్రికా, డాక్టర్ వెంకట్ తరిగోపుల నార్వే, సుధాకర్ కువైట్, లక్ష్మణ్ దక్షిణాఫ్రికా, రత్నకుమార్ కవుటూరు సింగపూర్ , పీసపాటి జయ హాంకాంగ్ తదితరులు పాల్గొన్నారు.



# దసరా బరిలో సై అంటున్న చిత్రాలు ఇవే...





కరోనా వచ్చిన తరువాత టాలీవుడ్ సినిమాల నిర్మాణం రిలీజ్ లు బాగా తగ్గిపోయాయి. సెంటిమెంట్‌ను చూసే సినీ పరిశ్రమలో పండుగల సమయంలో పెద్దఎత్తున తమ సినిమాలను రిలీజ్ చేయడం చాలామంది నిర్మాతలకు, దర్శకులకు పరిపాటే. అలాగే ఈసారి కూడా టాలీవుడ్‌లోని కొన్ని చిత్రాలకు దసరాకు రిలీజ్ చేయాలని కొంతమంది నిర్మాతలు ప్లాన్ చేసుకుంటున్నారు. అందులో చిన్నది, పెద్దది సినిమాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు. అంతా అనుకున్నట్లు జరిగితే రాజమౌళి మల్టీస్టారర్ చిత్రం ఆర్.ఆర్.ఆర్ విడుదల కావాల్సి ఉంది. అయితే ఈ మూవీ వాయిదా పడుతుందన్న ఇన్‌సైడ్ టాక్‌తో పలు సినిమాలు విడుదలకు రెడీ అయ్యాయి. మెగా హీరోల సినిమాలు కూడా దసరా బరిలో ఉండటం విశేషం. అక్టోబర్ 1న సాయిధరమ్ తేజ్ రిపబ్లిక్, 8న వైష్ణవ్ తేజ్ కొండపొలం, అదేరోజున అఖిల్ అక్కినేని నటించిన మోస్ట్ ఎలిజబుల్ బ్యాచిలర్ సినిమాలు విడుదలవుతున్నాయి. మరోవైపు అక్టోబర్ 14న అజయ్ భూపతి మల్టీస్టారర్ మూవీ మహాసముద్రం విడుదల కానుంది. దసరా బరిలోనే నందమూరి బాలకృష్ణ, బోయపాటి సినిమా అఖండ కూడా విడుదలవుతుందని వార్తలు వస్తున్నాయి. అయితే అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు ఆర్య, విశాల్ మల్టీస్టారర్ మూవీ 'ఎనిమీ'కూడా దసరా పండగకే రానుంది. ఇలా దసరా సీజన్‌కు బాక్సాఫీస్ కళకళలాడే అవకాశాలు కనిపిస్తున్నాయి.








# బిగ్‌బాస్ రచ్చ మొదలైంది...చివరివరకు షో ఆకట్టుకుంటుందా?

బిగ్ బాస్ సీజన్ 5 లో హౌస్ లో రచ్చ మొదలైంది. మొదటి వారమే కంటెస్టంట్ల నామినేషన్ల పేరుతో కంటెస్టంట్ల మధ్య బిగ్ బాస్ చిచ్చుపెట్టాడు. సాధారణంగా ప్రతి సోమవారం నామినేషన్ ప్రక్రియ ఉంటూ వస్తున్న సంగతి తెలిసిందే. తొలి వారం నామినేషన్ ప్రక్రియ కోసం బిగ్ బాస్ ఓ టాస్క్ ఇచ్చాడు. ఎవరినైతే నామినేట్ చేయాలనుకుంటున్నారో వారి ఫొటోలతో ఉన్న చెత్త బ్యాగులు తీసుకొని డస్ట్ బిన్‌లో వేయాలని చెప్పాడు. ఇలా ప్రతి కంటెస్టెంట్ సరైన కారణం చెప్పి ఇద్దరి కంటెస్టెంట్స్‌ని నామినేట్ చేయాల్సిందిగా కోరాడు. అయితే హౌజ్‌లో అడుగు పెట్టి ఒక్కరోజే కావడంతో నామినేట్ చేయడానికి నానా కారణాలు వెతుక్కోవల్సి వచ్చింది. ఈ నామినేషన్ ప్రక్రియలో కొందరి మధ్య వాగ్వాదం జరగగా, కొందరు తమపై వేసిన ఆరోపణలు ఖండించారు. జెస్సీ, కాజల్, హమీదా వంటి వారు ఎమోషనల్ అయి కన్నీరు పెట్టుకున్నారు. ఇక చివరిగా ఫస్ట్ వీక్‌లో ఎక్కువ ఓట్లు వచ్చిన రవి, మానస్, సరయూ, కాజల్, హమీదా, జెస్సీలు నామినేషన్‌లో ఉన్నారు. ఇందులో నుండి ఒకరు బయటకు వెళ్లనున్నారు.

కాగా బిగ్‌బాస్ సీజన్ 5 సెప్టెంబర్ 5న సాయంత్రం 6 గంటలకి ఓ పండగలా, ఓ ఉత్సవంలా ప్రారంభమైంది. సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 10 గంటలకు శనివారం, ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారం అవుతుంది అంటూ మెనేజ్ మెంట్ ఓ ప్రెస్ నోట్ విడుదల చేసింది. ఒక షోలో రకరకాల మనస్తత్వాలు వున్న హౌస్ మేట్స్ ని ఎవర్ గ్రీన్ మన్మధుడు, వెండితెర కింగ్ నాగార్జున ఎలా డీల్ చేసారో మనం చూసాం. సీజన్ 5లో సుమారు వంద రోజుల ప్రయాణంలో చివరివరకు ఎవరునిలుస్తారో లేదో వేచి చూడాల్సిందే.

# ఎన్టీఆర్ షోకు గెస్ట్‌గా రాజమౌళి?

యంగ్ టైగర్ ఎన్టీఆర్ వ్యాఖ్యాతగా ఎవరు మీలో కోటీశ్వరులు విజయవంతంగా ప్రసారం అవుతోంది. ఇప్పటికే ప్రారంభ ఎపిసోడ్‌కు రామ్‌చరణ్ గెస్టుగా వచ్చి అందరినీ అలరించాడు. తారక్‌తో ఎన్నో ముచ్చట్లను చెప్పాడు. ఇప్పుడు దర్శక ధీరుడు రాజమౌళి కూడా ఎన్టీఆర్ షోలో గెస్టుగా పాల్గొన్నట్లు చెబుతున్నారు. ఇందులో నిజం ఎంతో అధికారికంగా ఇప్పటివరకు తెలియరాలేదు. ఎన్టీఆర్ హోస్ట్ చేస్తున్న రియాలిటీ షో ఎవరు మీలో కోటీశ్వరులు షూటింగ్ అన్నపూర్ణ స్టూడియోలో జరుగుతున్న సంగతి తెలిసిందే.





# రియల్ ఎస్టేట్ రంగంలో అత్యద్భుతాలను ఆవిష్కరిస్తున్న సమూహ ప్రాజెక్ట్స్






మల్లికార్జున్ కుర్రా, ఎండి, సమూహా ప్రాజెక్ట్స్

రియల్ ఎస్టేట్ రంగంలో తనదైన శైలిలో ప్రాజెక్టులను చేపడుతూ, కస్టమర్లలో విశ్వాసాన్ని పెంపొందించుకుంటూ ముందుకెళుతున్న సంస్థ సమూహ . ప్రీమియం ప్రాజెక్టులకు పెట్టింది పేరు సమూహ ప్రాజెక్ట్స్. కొత్త కొత్త నిర్మాణాలతో రియల్ ఎస్టేట్ రంగాన్ని కొత్త పుంతలు తొక్కిస్తోంది. ఈ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున్ కుర్రా, చైర్మన్ ఎన్ అనితలు ప్రాజెక్టుల ఏర్పాటులో దూసుకుపోతున్నారు. భూ సేకరణ, నిర్వహణల్లో ఎంతో అనుభవం ఉన్న సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున్ సంస్థలో అనేక కీలక బాధ్యతలు నిర్వహిస్తూ మూలస్తంభంలా ఉంటున్నారు ఇప్పటికే ఆయన హైదరాబాద్, బెంగళూరు, వైజాగ్ వంటి మెట్రోపాలిటన్ నగరాల్లో దాదాపు 40 హై ప్రొఫైల్ ప్రాజెక్టులను దిగ్విజయంగా పూర్తి చేశారు. క్వాలిటీ, సర్వీస్‌లను అభినందించే వినియోగదారుల అవసరాల మేరకు వారు మెచ్చే రీతిలో భవనాలను అందించి ఈ రంగంలో అత్యున్నత స్థాయికి చేరడమే తమ లక్ష్యమని కుర్రా మల్లికార్జున్ చెబుతున్నారు.

పెరుగుతున్న డిమాండ్‌తో పాటు అవసరాలకు అనుగుణంగా రియల్ ఎస్టేట్ రంగంలో సమూహ ప్రాజెక్ట్స్ సంస్థ దూసుకుపోతోంది. అత్యద్భుతమైన ప్రాజెక్టులను సరసమైన ధరలకే అందించే ఆలోచనతో సమూహ సరికొత్తగా అడుగులు వేస్తోంది. హైదరాబాద్ బేస్‌గా దేశ వ్యాప్తంగా అనేక కీలక ప్రాజెక్టులను నిర్మిస్తూ ప్రజల్లో గొప్ప పేరు సంపాదించుకుంటోంది. దీనికోసం సంస్థలో ప్రత్యేకమైన నిపుణుల బృందం ఉంది. ఈ బృందం ఆధ్వర్యంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా భవనాలను నిర్మిస్తూ వినియోగదారుల నుంచి మన్ననలు అందుకుంటోంది. సెక్యూరిటీ విషయంలో కూడా సమూహ సంస్థ కచ్చితమైన నిబంధనలు పాటిస్తుంది. నిర్మాణ స్థలం చుట్టూ ముందుగా ఓ గోడ నిర్మించి చుట్టుపక్కల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తుంది. నాణ్యతలో రాజీ లేకపోవడం, వినియోగదారుల కోరిక మేరకు అన్ని హంగులతో అందమైన, అద్భుతమైన ప్రాజెక్టులను అందిస్తున్న సమూహ ప్రాజెక్ట్స్ హైదరాబాద్‌లోనే గొప్ప రియల్ ఎస్టేట్ సంస్థగా అనతి కాలంలోనే గొప్ప స్థాయికి చేరింది.

ప్రస్తుతం సమూహ ప్రాజెక్ట్స్ 3 ప్రాజెక్టులు నిర్వహిస్తోంది.

1. సమూహా గ్రీన్ ఫార్మా
2. సమూహ ఫార్మా వ్యాలీ
3. సమూహ గోల్డెన్ గేటెడ్ టౌన్‌షిప్ వంటి భారీ ప్రాజెక్టుల నిర్మాణాలు ఉన్నాయి.

ఇక ఇప్పటివరకు సమూహ ప్రాజెక్టు ఎన్నో ప్రాజెక్టులను చేపట్టింది. అలాగే భవిష్యత్తులో కూడా ఎన్నో భారీ ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తోంది. అందులో సమూహ గ్రీన్ సిలికాన్ సిటీ, సమూహ గ్రీన్ స్మార్ట్ సిటీ, సమూహ గ్రీన్ ఈ-సిటీ వంటివి చేపట్టనుంది. అలాగే హైదరాబాద్ వేదికగా దేశంలో ఎక్కడా లేని ఫార్మాస్యూటికల్స్ పార్క్ నిర్మించేందుకు సమూహ ప్రాజెక్ట్స్ కంకణం కట్టుకుంది. దీనితో పాటు మరో 5 ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను కూడా నిర్మించేందుకు సంస్థ రెడీగా ఉంది. ప్రస్తుతం భారీ ప్లాటింగ్ వెంచర్స్‌పై దృష్టి సారించి సమూహ ప్రాజెక్ట్స్ భవిష్యత్తులో గేటెడ్ కమ్యూనిటీల నిర్మాణాలపై దృష్టి సారించనుంది.

ఇటీవలే ఫోర్బ్స్ మ్యాగజైన్ కూడా మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున్ కుర్రాపై ప్రత్యేక కథనాన్ని వెలువరించింది.

ఈ సంస్థకు సంబంధించిన ఇతర వివరాలకోసం www.samoohaprojects.com చూడండి.



Forbes

CONTENTS



Editor's Pick

Building Abodes that Embody Magnificence



*Beautiful Investments for Peaceful Life.....*

# Surabhi gardens -2

Warm Welcome to

URBAN FARMING COMMUNITY

## Farms & Resorts @ Kolanupaka

LIVE WITH NATURE
FARMING IS THE FUTURE

Project by :

**KAKSHAYANI**
INFRA AND DEVELOPERS PVT. LTD.

3rd Floor, Telangana Co Operative Society Building, SBH Colony,
LB Nagar, Hyderabad. Landmark : LB Nagar Metro Station

**OFFICES : TARNAKA | KARMANGHAT | L.B. NAGAR**

**CELL : 98666 67353**

Surabhi Gardens 1 & 2

### Project Highlights

- 40' ft & 30'ft Roads
- Club House
- Swimmingpool
- Children Play Area
- Club House Membership
- Convention Hall
- Plantation Supervision
- 100% Eco Friendly Weather
- Goshala
- Cottages & Restaurant Facility
- Well Designed Parks
- Drip Irrigation System
- 24/7 Security with Fencing
- 100% Vaasthu

### Location Highlights

- 50 Acres Prestigious Mega Farming Land
- 2000 Year Old Historical Jain Mandir
- Famous Sri Someshwara Swamy Temple
- Archeology Museum
- 10 miles drive to Yadagirigutta Temple
- 1.5 kms to Siddipet, Karimnagar Highway
- 5 min. drive to Aler Rly. Station & Bus Stand
- 6 kms from (Warangal-Hyd) Highway
- Close to Engineering & Medical Colleges


Site Original Photos


Site Original Photos


Site Original Photos

Site Original Photo




Site Original Photos


Site Original Photos

Site Original Photos



RNI APTEL/ 2010 / 34498

NCC WISHES A PROMISING BRIGHTER NEW YEAR
HAPPY 2021 NEW YEAR

READY TO MOVE-IN




Toll-Free: **767-100-4000**

NCC Urban

Enjoy Our Extended
Special Offer
New Blocks - 7 & 12

PAY LITTLE
**10% NOW**

AVAIL MAX
**80% LOAN**

COMPLETE PAY
**10% HANDOVER**

6 Blocks are Vibrant with Residents
Block-7 & 12 are open for Bookings

**NCC URBAN ONE**
@ NARSINGI CIRCLE

Integrated township with gated community residential and commercial at the most happening place Narsingi Circle

RERA No: Po2400000379 For Blocks - 6, 8 & 12

| 3 & 4 BHK Luxury Units | All Premium Facilities | Excellent Lobbies Wide Corridors | Spacious Floor Plans | Lush Greens | Clubhouse with Amenities |
|---|---|---|---|---|---|

Block-5 in Hand Over Process
Block-6 is Nearing Completion
Blocks - 7 & 12 are Open for Bookings

Premium Confominiums of
4 BHK Simplex & 5 BHK Duplex

NCC Urban Gardenia
@ GACHIBOWLI

ONLY FEW UNITS AVAILABLE



Contact: **99498 33255, 80083 00381, 91001 77728, 70329 97961**
saleshyd@nccurban.com | www.nccurban.com

Hyderabad | Bengaluru | Chennai | Guntur | Kochi | Ranchi